# United States confers 'Legion of Merit' award on Prime Minister NarendraModi

December 21, 2020

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి 'లీజన్ ఆఫ్ మెరిట్' అవార్డును ప్రదానం చేసిన యునైటెడ్ స్టేట్స్

డిసెంబర్ 21, 2020

అత్యున్నత పురస్కారమైన 'ద లీజన్ ఆఫ్ మెరిట్, డిగ్రీ చీఫ్ కమాండర్'ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి 21 డిసెంబర్ 2020న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ) అధ్యక్షుడు ప్రదానం చేశారు. ప్రపంచ శక్తిగా భారత్ అవతరించడంలో ప్రధాన మంత్రి యొక్క దృఢ నిశ్చయంతో కూడిన నాయకత్వం మరియు విజన్, అదేవిధంగా భారత్-యునైటెడ్ స్టేట్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పురోభివృద్ధి చేయడంలో ఆయన అందించిన అసాధారణ సహకారం ఇంకా ప్రపంచ శాంతి మరియు సుసంపన్నతలను ప్రోత్సహించడంలో ఆయన చూపిన చొరవకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది.

చీఫ్ కమాండర్‌కు సంబంధించిన అత్యున్నత డిగ్రీ అయినటువంటి 'ద లీజన్ ఆఫ్ మెరిట్' అనేది ప్రధానంగా ఇతర దేశాలకు చెందిన అధినేతలు లేదా ప్రభుత్వాధిపతులకు, యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడు ప్రదానం చేసే ప్రతిష్టాత్మక అవార్డు.

ప్రధాన మంత్రి తరఫున యునైటెడ్ స్టేట్స్‌లో భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధు ఈ అవార్డును అందుకున్నారు. ఈ వేడుకలో, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి స్కాట్ మోరిసన్, అలాగే జపాన్ మాజీ ప్రధాన మంత్రి షింజో అబేకు కూడా 'ద లీజన్ ఆఫ్ మెరిట్, డిగ్రీ చీఫ్ కమాండర్' అవార్డును ప్రదానం చేశారు.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 21, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.